

# తొలి కానుక

''చెప్పవే చిరుగాలి
చల్లగా ఎదగిల్లి
ఎక్కడే వసంతాలకేళీ
చెప్పవే ఎటో తీసుకెళ్ళి...''

ఎక్కడో టీ కొట్లోంచి సన్నగా వినిపిస్తోన్న పాట. నిజంగానే చల్లటి గాలిని కిటికీల్లోంచి మేడపైకి తీసుకొస్తోంది. మెత్తటి పరుపుపై పడుకున్నా నిద్రపట్టక అటునుంచి ఇటు తిరిగాడు ప్రభాత్. సమయం రాత్రి పదిన్నర కావొస్తోంది.

**శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన**

చిరుగాలితో పోటీగా కిటికీ సందుల్లోంచి లోపలికి దూరిన పున్నమి చంద్రుని వెన్నెల బెడ్‌లైట్ వెలుగుతో కలిసి మరింత ప్రశాంతంగా రూమంతా పరుచుకుంది. రోజూ..మంద్రస్థాయిలో మెలోడీస్ వింటూ నిద్రలోకి జారుకునే ప్రభాత్‌కి మూడ్నెళ్లుగా నిద్రే కరువైంది.

పక్కకి వత్తిగిల్లిన అతనికి ప్రశాంతంగా నిద్రిస్తున్న సుచిత్ర కనిపించింది. నాలుగైదేళ్ళుగా ప్రేమించి..ఏరి కోరి చేసుకున్న ఇంకా తన సొంతం కాని ఇల్లాలు.


గదంతా పరుచుకున్న వెన్నెల వెలుగుకి ధీటుగా. ఆమె ఒంటి పాల మీగడల కాంతి మరింత ఇంపుగా తోచింది అతనికి. సన్నగా వీస్తున్న గాలికి కదుల్తున్న అందమైన మోము మీది ముంగురులు. ఎగుర్తున్న పైటంచు చాటున పల్చని నడుము...అతన్ని గతంలోకి లాక్కెళ్ళాయి.

అవి..ప్రభాత్ పి.జి. చేసే రోజులు..చిన్నప్పుడే తల్లిని కోల్పోయిన ప్రభాత్...మేనత్త దగ్గర పల్లెటూర్లో పెరిగాడు. తండ్రి కలకత్తాలో వున్న ఫ్యాక్టరీ చూసుకుంటూ...కొడుకు పెంపకం పూర్తిగా అక్కగారికే అప్పగించాడు.

ఆరోజు..ప్రభాత్ సుచిత్రను చూసిన మొదటి రోజు.

గత పది రోజులుగా పూజారిగారు కలవటం లేదని, ఏదో పనుండి..ఉదయాన్నే ఆలయంలో కలవొచ్చని..బలవంతంగా అతన్ని నిద్రలేపి పంపింది మేనత్త. అసలే ధనుర్మాసం.. చలి పులిలా కొరికేస్తుంది.

దాదాపు ఊరి బయట ప్రశాంత వాతావరణంలో కొండపైన..రంగనాధుని ఆలయం. చుట్టూ కాస్తంత ఎత్తుగా, గుడికి దగ్గరగా వున్న కొండగుట్టలూ..అటుపైన పచ్చటి పొలాలు.. దట్టంగా పొగమంచు..'నేనూ ఇప్పుడే వస్తున్నా



ఎం. మాధవీకృష్ణ

సుమా..!' అంటూ మంచు పొరలపై కాంతి పుంజాలు పరుచుతూ..గుడి తూర్పు భాగంలో ఉదయ భాస్కరుడు.

చూడముచ్చటైన దృశ్యం. ఉదయాన్నే నిద్రచెడగొట్టిందన్న అత్తయ్య మీది కోపం మంచులా కరిగిపోయింది.

మెట్లెక్కుతూ..అప్పుడు చూశాడామెని. ప్రక్కనే వున్న నాన్నమ్మ చేయి పట్టుకుని జాగ్రత్తగా క్రిందికి దించుతూ కనిపించింది.

తలస్నానం చేసిందేమో..ఇంకా తడి ఆరని జుట్టుని రెండు ప్రక్కలా పిన్నులు పెట్టి వదిలేసింది. ఈరోజుల్లో అరుదైపోతున్న తెలుగు సాంప్రదాయం..పట్టులంగా ఓణీలో సన్నగా..పొడుగ్గా..పారిజాత పూల మెత్తదనాన్ని ఎవరో ఒంటికద్దినట్లుగా..సుత్తిమెత్తగా..తీరైన కనుముక్కు..చిన్నగా వున్న గులాబీ రంగు పెదాలు..పచ్చని పసిమి ఛాయలో..'నన్ను చూడవా?' అంటూ గాలికి కదులుతున్న పైట మాటున ఒంపుసొంపుల నడుము..వెరశి మేమంతా ఎక్కడివాళ్లం అక్కడ కుదురుగా పొందిగ్గా వున్నాం అంటున్న శరీర భాగాలు.

చూస్తుండగానే వెండి మంజీరాలు ఘల్లు ఘల్లున శబ్దం చేస్తూంటూ అతని పక్క నుండి వెళ్ళిపోయింది.

ఆ సుప్రభాత వేళ..ధనుర్మాసపు చలిలో...ప్రభాత్‌కి తన దేవేరి దర్శనం అయ్యింది. అటుపైన ఆమె ఎక్కడ కనిపించినా..అతని చూపులు మౌనరాగాలయ్యేవి.

హఠాత్తుగా తండ్రి మరణం ...ఫ్యాక్టరీ నష్టాల్లో కూరుకుపోవటంతో ప్రభాత్ కలకత్తా చేరాడు. ఆర్థికంగా చితికిపోయిన వ్యాపారాన్ని, నిరాశావాదంలో వున్న ఉద్యోగుల్ని, వర్కర్స్‌ని ఒక కొలిక్కి తేవటానికి అతనికి రెండేళ్లపైనే పట్టింది. నిద్రాహారాలు లేకుండా..అహోరాత్రులు శ్రమించాడు.

మరిక అతను వెనక్కి తిరిగి చూడలేదు. అంతటి పని వత్తిడిలో కూడా అతను సుచిత్రను మరిచిపోలేదు. ఆమెను ఎలాగైనా సొంతం చేస్కోవాలనే ఆశ అతనికి ఉత్సాహాన్ని నింపేది.

మరికొన్నాళ్లకే పెద్దవాళ్ల రాయబారాలు..సుచిత్ర మెడలో మూడుముళ్లు వేయటం జరిగింది. అదృష్టవశాత్తు ఆస్తి, అంతస్తు, అందం, గుణగణాలు...మరీ ముఖ్యంగా కూతుర్ని కోరుకున్నవాడు దొరకటంతో సుచిత్ర తల్లిదండ్రులు సంతోషంగా ఒప్పుకున్నారు.

ఆరోజు- వారి తొలిరాత్రి. ఎదురుచూసిన విరహగీతికలేవో..ఒక్కసారి కుప్పగా వచ్చి పడ్డట్లయ్యింది ప్రభాత్‌కి. సుచిత్ర రాగానే..కౌగిలింతలతో ముట్టేసి ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నాడు.

చిత్రంగా..అతని ఊహాకందని అభ్యర్థన.

''మీరేమీ అనుకోనంటే..మరో రెండ్నెల్లలో డిగ్రీ కంప్లీట్ అవుతుంది. ఎగ్జామ్స్ అయ్యేవరకు..ఫ్రెండ్సులా వుందాం..ప్లీజ్!'' ఇల్లాలైన ప్రియురాలి తొలి విన్నపం.

ఒక్కసారిగా..గుండె జారిపోయిన ఫీలింగ్ అతనిలో. అలాగని ఇన్నాళ్లు ఎదురుచూసిన అతనికి రెండ్నెల్లు పెద్ద సమయం అనిపించలేదు.

విసుగు, బాధ, నిరాశల్ని మొహంలో కన్పించనీకుండా..దుప్పటి పక్కన పరుచుకున్నాడు.

అలా..ఆమె ఎగ్జామ్స్ కంప్లీట్ అయ్యాయి కానీ..వాయిదాపడ్డ తొలిరాత్రి వారికోసం అలాగే ఎదురుచూస్తుంది.

★ ★ ★

''నీకసలు బుద్ధుందా?'' అప్పటికి మూడో సిగరెట్ ఆర్పుతూ..ఆరోసారి అన్నాడు అనురాగ్.

''ఏం చెయ్యనురా? తనో పక్క స్టడీస్ అంటుంటే..'' ఫస్ట్‌నైట్ ప్రహసనాన్ని గుర్తు తెచ్చుకుంటూ అన్నాడు ప్రభాత్.

''సరే..అప్పుడంటే..ఏదో స్టడీస్ పాడైపోతాయని అనుకుందొచ్చు. ఇప్పుడు ఎగ్జామ్స్ అయ్యి కూడా..నెలరోజులైందంటున్నావ్. ఇంకా నువ్విలాగే వుండు. నిన్ను సత్యహరిశ్చంద్రుడు అనుకోక పోగా..ఒట్టి వాజమ్మవనుకుంటుంది'' చెప్పేశాడు అనురాగ్.

''తన ఉద్దేశం తెలుసుకోకుండా..'' నసిగాడు.

''నువ్వేమో మైనపు బొమ్మలా..పక్కన పడుకొంటూ వుండు. తనేమో ఉద్దేశాలు చెబుతుంది'' 'ఉద్దేశం' అనే మాటను వత్తి పలుకుతూ అన్నాడు.

''మంచి సలహా ఇస్తావని నిన్నడిగితే...'' గయ్యిమన్నాడు ప్రభాత్.

''పిచ్చికన్నా! భగవంతుడు ప్రతి స్త్రీలో 'అమ్మతనం' అనే అమృతాన్ని సృష్టించాడు. బిడ్డకానీ, భర్తకానీ..తన నుండి సహాయమో..ప్రేమో..మరొకటో..కోరుకుని తపిస్తున్నారంటే కరిగిపోని ఆడవాళ్లుండరు. నువ్విలా దగ్గరికి రా..'' ప్రభాత్ చెవిలో గీతోపదేశం చేశాడు అనురాగ్.

★ ★ ★

ఆ రోజు నైట్ ఫస్ట్‌షో సినిమా చూసొస్తూ..వర్షంలో తడిసి ముద్దయ్యారు ప్రభాత్, సుచిత్ర.

''సుచిత్రా! ఈ టర్కీ టవల్స్ చూడు..చాలా మెత్తగా పల్చగా వున్నాయ్. ఇవాళ ఆఫీసులో ఎవరో

## మల్లికా మజాకా!

మల్లికా షెరావత్ అంటేనే కుర్రకారు హుషారెక్కిపోతారు. అంత రొమాంటిక్ పోజులిస్తుంది. ఇక కమల్‌తో నటిస్తోందంటే చెప్పాలా! 'దశావతారం' సినిమాలో కమల్-మల్లికల నడుమ ప్రేక్షకులు ఎక్స్‌పెక్ట్ చేసే హాట్ సీన్లు బానే వుంటాయని ఆ సినిమా దర్శకుడు రవికుమార్ ఈమధ్యనే నవ్వుతూ సెలవిచ్చాడు. అంతే కదా! మల్లిక వుండగా ఆమాత్రం మసాలా లేకపోతే ఆమె ఆ పాత్ర చేసే ప్రయోజనం ఏం వుంటుందీ అనేది దర్శకుడి మాటల్లో అంతర్లీనంగా వినిపించడం లేదూ!



సేల్స్‌మెన్ వస్తే..'' బెడ్‌రూం తలుపు తెరుచుకుని లోపలికి వచ్చిన ప్రభాత్ కళ్లు వెడల్పయ్యాయి.

తడిసి, ఒంటికి అతుక్కుపోయిన చీరను భుజంమీద నుండి తప్పిస్తూ..అనుకోని అతని రాకకి బిత్తరపోయి నిల్చుంది. తడికి బిగుసుకుపోయిన బట్టల్తో..అందాలన్నీ ఆరబెట్టుకుంటున్న జలకన్యలా వుంది ఆమె. మొహం మీద అతుక్కుపోయిన ముంగురులు.. ఈదురుగాలికి కొట్టుకొచ్చిన ఇసుకరేణువులు..పలుచని, నునుపైన పొట్టపై అతుక్కుపోయి బ్యూటీస్పాట్‌లలా మెరుస్తూ..'నీకీ ఛాన్స్‌లేదుగా' అంటూ వెక్కిరిస్తున్నట్లుగా తోచింది అతనికి.

ట్రాన్స్‌లో వున్నవాడిలా..ముందుకి కదిలాడు. ''వర్షమూ..ఈదురుగాలేనా? నేను మాత్రం వాటిని మించి ఉధృతం సృష్టించినా? నువ్వు అవకాశం ఇస్తే-?'' అన్నంత గట్టిగా, బలంగా ఆమెని చుట్టేశాడు.

చెంపలను తాకుతున్న అతని ఊపిరి, ''సుచీ! ఐ లవ్ యూ..ఐ వాంట్ యూ..'' అంటూ మత్తుగా..గుసగుసగా ఉచ్చరిస్తూ మెడను తాకుతున్న అతని పెదవుల స్పర్శ..సరికొత్త వింతైన అనుభవం. అలాగే చేష్టలుడిగి బొమ్మలా నిలుచుండిపోయింది.

''టచెస్ ఇవ్వరా..టచెస్..చిన్న చిన్న జర్కిలిచ్చి వదిలెయ్. నువ్వు తపిస్తున్నట్లుగా తెలియచెయ్. అంతే..'' చెవిలో గీతోపదేశం చేసిన అనురాగ్ హెచ్చరిస్తున్నట్లుగా అన్పించింది ప్రభాత్‌కి.

ఆమె చలనం లేకుండా నిలబడిపోవటం చూసి, తప్పు చేసిన వాడిలా..''సారీ! సారీ!'' అంటూ ఠక్కున వదిలేసి బయటికి నడిచాడు.

ఏ రియాక్షనూ లేక...బొమ్మలా నిల్చున్న భార్యని చూసి ఏడుపొచ్చినంత పనైంది ప్రభాత్‌కి.

★ ★ ★

అసలే పెళ్ళైన దగ్గర్నుండి కాస్తో, కూస్తో నిద్రకు కరువవుతున్న రాత్రిళ్లు...ఈ సంఘటన మూలంగా..వారం రోజులుగా..అస్సలు నిద్రపోనివ్వటం లేదు ప్రభాత్‌ను.

''తను తప్పు చేశాడా? అసలు ఆమె మనసులో ఏముంది?'' ఈ ప్రశ్న ఎన్నోసార్లు వేసుకున్నాడు.

ఈ కాలం అబ్బాయిల్లా..తను సుచిత్రకు ప్రేమ సందేశాలు పంపలేదు. ప్రేమ కబుర్లు చెప్పలేదు. ఎంతసేపు..ఆమెని పెళ్లి చేస్కోవాలనే ఉద్దేశమే తప్ప..తన ప్రేమ సంగతి ఏనాడూ ఆమెతో చెప్పలేదు. ఆమె అభిప్రాయమూ..కనుక్కోలేదు.

పెద్ద ఫోజుగా..పెద్దవాళ్లతోనే సంప్రదింపులు జరిపాడు.

పోనీ..తనంటే ఇష్టం లేదా అంటే? అలా చెప్పేందుకు వీలు లేదు. వచ్చిన పది రోజులకే తన ఇష్టాయిష్టాలు పసిగట్టేసింది. రుచిగా..అతనికిష్టమైన ఐటమ్సే ఎక్కువగా వంట చేస్తుంది. వేళకు అన్నీ అమరుస్తుంది. ఓ ఫ్రెండ్‌లా మాట్లాడుతుంది.

వేకువ జామునే దీపారాధన చేస్తూ..శ్రావ్యమైన కంఠంతో అష్టోత్తరం చదువుతూ..ఈ ఇంటికి అచ్చమైన కోడలిలా ప్రవర్తిస్తుంది.

''ఎవరితో తమ సమస్య చెప్పాలి?''..ఎవరితోనైనా చెప్పే విషయం కాదు. ఈ సారి ఫస్ట్‌నైట్ విషయంలా..అనురాగ్‌తో చెప్పటం తనకే తలవంపులు.

''అత్తయ్య..?''

ఒంటరి బతుకులో తనొక్కడే ఆశాకిరణం ఆమెకి. అనుకోకుండా తారసపడ్డ ఇద్దరు అనాథలతో తండ్రిపేరున ప్రారంభించిన 'ఛారిటబుల్ ట్రస్ట్', ఫ్యాక్టరీ లాభాల్లోంచి కట్టించిన 'ఆర్ఫన్ హోమ్'...ఈరోజు ఇరవైమంది పిల్లలకు పైగా..అనాథపిల్లలతో ఆమె ఆధ్వర్యాన నడుస్తుంది. నెల నెలా కొంత మొత్తం ప్రభాత్ ఫ్యాక్టరీ నుండి డైరెక్టుగా శరణాలయానికి వెళుతుంది.

వృద్ధాప్యంలో తనకింత మంచి వ్యాపకాన్ని కల్పించి బోల్డంత ఆత్మతృప్తిని కలిగించిన మేనల్లుడంటే..కొండంత ప్రేమే కాదు..అనంతమైన గౌరవం కూడా.

చిన్న వయసులో అంత పెద్ద ఫ్యాక్టరీ భారాన్ని తనపై వేసుకుని..దాన్ని అతను నడిపించిన తీరు..అతని శ్రమించే తత్వం..ప్రేమించిన అమ్మాయిని పెళ్ళాడటంలో అతను చూపిన పట్టుదల, శ్రద్ధ..ఆమె ప్రేమ ఎప్పుడూ..ప్రభాత్‌ని ఉక్కిరిబిక్కిరి చేసే పూలజల్లులాంటిది.

అనవసరంగా..తమిద్దరి విషయాలు...పెద్ద వాళ్ల వరకూ వెళ్లడం ఇష్టం లేకపోయింది ప్రభాత్‌కి.

''తన ప్రేమే నిజమైతే...ఆ ప్రేమే సుచరిత్రను తన దగ్గరకు చేరుస్తుంది'' అనుకున్నాడతను.

ఆ సుదినం రానే వచ్చింది.


★ ★ ★

ఆరోజు ప్రభాత్ పుట్టిన రోజు. ఉదయాన్నే అతనికి తనే తలారా స్నానం చేయించింది సుచిత్ర.

అతనికిష్టమని పులిహోర, చక్రపొంగలి చేసింది. పొద్దుటే ఇద్దరూ గుడికి వెళ్ళొచ్చారు. ఆ సాయంకాలం తెల్లని మల్లెపూవులాంటి బట్టలు కాటన్ లాల్చీ, పైజమా గిఫ్ట్ అంటూ ప్రెజెంట్ చేసింది.

## యాభై లక్షల నయనతార

**అతి తక్కువ కాలంలో స్టార్‌డమ్‌ని సొంతం చేసుకున్న నయనతార ప్రస్తుతం తెలుగుతోపాటు తమిళంలో బిజీ హీరోయిన్. ఈ దీపావళికి ఆమె నటించిన మూడు తమిళ సినిమాలు రిలీజ్ అయ్యాయంటే ఆమె ఎంత బిజీగా వుందో తెలుస్తోంది కదా! ప్రస్తుతం సినిమాకి అర కోటి రెమ్యునరేషన్‌ని డిమాండ్ చేస్తున్నట్టు కూడా సినీ ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అదృష్టం కలిసొస్తే అంతే మరి!**



ఉదయంనుంచీ సరదాగా, ఉల్లాసంగా ఏదో ఒకటి మాట్లాడుతూనే వుంది. నిండు గోదావరిలా నిశ్శబ్దంగా వుండే అమ్మాయి- గలగల సందడి చేసే అల్లరి గోదావరిలా..సుచిత్ర ప్రవర్తన కొద్దిగా ఆశ్చర్యం అన్పించింది ప్రభాత్‌కి.

''పైకి వస్తారా...? పడుకుందాం..'' మాటలు విన్పించటంతో క్రింద హాల్లో కూర్చుని టి.వి. చూస్తున్న ప్రభాత్ రిమోట్‌తో ఆఫ్ చేస్తూ పైకి చూశాడు.

మేడపైన బాల్కనీలోంచి క్రిందికి వంగుతూ పిలుస్తోంది.

గదిలోకి అడుగుపెట్టిన ప్రభాత్‌కి అద్భుత లోకం లోకి స్వర్గద్వారాలేవో తెరుచుకున్నట్లుగా.. వింతగా.. ఆనందం.. సంభ్రమం.. ఒక్కసారిగా ముప్పిరిగొన్నాయి.

రకరకాల పూలు..సృష్టిలో ఎన్ని రంగులున్నాయెూ.. అన్నీ బెడ్‌రూంలో.. కొన్ని మూలలుగా మంచానికి చుట్టుకుపోతే..మరికొన్ని మంచంపై అందమైన హృదయాకారంలో రూపుదిద్దుకుంటే..ఇంకొన్ని వింతరంగుల కాంబినేషన్‌తో నేలమీద 'వెల్‌కమ్' చెబుతుంటే..మరిన్ని తెల్లని గోడలకు 'ప్రభాత్ ఐ లవ్ యు' గా పరుచుకుని-గదంతా..రకరకాల పూలతో కదంబవనంలా..పక్కనే అర్ధాంగి.. తెల్లని చీరలో, తలలో జాజి పూలతో, నయున మనోహరంగా..కాటుక కళ్లు అల్లార్చుతూ..బెదురుగా సిగ్గుగా...

''సారీ! మన రూమ్ కాదనుకుంటా'' తలుపుతీసి బయటికి నడవబోయాడు కాసింత బెట్టుగా.

కంగారుగా, మూసిన తలుపులకు అడ్డుగా నిల్చుంది.

''ఏంటి సంగతి?'' కళ్ళెగరేశాడు.


''వెళ్ళటానికి వీల్లేదు'' సోగకళ్లు మూగభాషను పలికాయి.

అతనిలో ఒక్కసారిగా..ఇన్నాళ్లుగా దాగున్న అల్లరి..అతని కళ్ళల్లో..''ఇప్పుడెక్కడికి పోతావ్?'' అనే కొంటెతనం.

అతను అంత దగ్గరగా..శరీరం వణుకుతున్నట్లుగా, స్పృహ తప్పుతున్నట్లుగా వుంది ఆమెకి. ఒళ్ళంతా చల్లబడిపోయిన ఫీలింగ్. చెంపలు కెంపులవుతుంటే పెదాలకి ఎర్రని గులాబీ రెక్కలేవో అతికించినట్లుగా ఎర్రబడుతుంటే..ఎటూ పోలేక తనని పూర్తిగా కప్పినట్లు నిలబడ్డ ఆజానుబాహుడు.

వెనుక వైపు వీపున మంచి గంధంతో చేశారేమో అన్పిస్తూ వెన్నుకి చల్లగా తగుల్తూ తలుపు చెక్క. పొడవైన మెడ..దాని క్రింది భాగం..శరీరంలోని బలమంతా ఆ ఒక్క ప్రదేశంలోకి చేరినట్లుగా..ఎగిసెగిసి పడుతూ..అతని నిశితమైన చూపులేవో బాణాల్లా గుచ్చుకుంటున్నట్లుగా సిగ్గుగా వుంది ఆమెకి.

ఆమె నునుపైన మేనిపై ఎక్కడెక్కడో తారట్లాడుతూ..పండుగ చేసుకుంటున్న అతని చేతివ్రేళ్లకి..అప్పుడు తగిలిందది.



''ఏమిటది?'' గొలుసు పైకి లాగుతూ విస్మయంగా అడిగాడు.

రెండు మంగళసూత్రాల నడుమ నల్లపూసలు, బంగారు గుండ్లు-వాటి మధ్యవుందా పెండెంట్. చిన్న మామిడి పిందె ఆకారంలో.

అది ఫస్ట్‌నైట్ సుచిత్రకు ప్రెజెంట్ చేయాలని తెచ్చిన గోల్డ్‌చెయిన్‌కున్న లాకెట్. చిన్న ఓపెన్ సిస్టమ్‌తో దాని లోపల ప్రభాత్ ఫోటో వుంటుంది.

ఆ రోజు నిరాశతో దాన్ని దిండు కిందే మర్చిపోయాడు.

చెప్పటానికి సిగ్గు అడ్డమొచ్చి ఒళ్ళంతా వెచ్చటి ఆవిర్లేవో కమ్ముకున్నట్లు అయింది ఆమెకి.

''నేనంటే ఇష్టమేనా?'' పెళ్లయిన ఇన్నాళ్లకి అతని గొంతులో ఆనందం. అతని మోములో తన మీద తనకి నమ్మకం.

''ఊ..: సైకిల్ వేస్కొని చుట్టూ తిరుగుతూ..సైట్ కొట్టేవారుగా..'' చిలిపిగా చెప్పింది.

''ఇదెప్పుడు కట్టుకున్నావ్?'' పెండెంట్ ఎత్తి చూపుతూ..ఆరాటంగా అడిగాడు.

''పదహేర్రోజుల లోపల..పచ్చుతాడు మార్చుకోవాలని అమ్మ ఫోన్ చేసింది..ఆ రోజు..'' చెప్పింది.

ఒక్కసారిగా అతని మదిలో మలయ మారుతాల చల్లని గాలి. ఆకాశవీధిలో వెన్నెల వెలుగులో..నక్షత్రాల తాడుతో చందమామనే ఊయల చేసుకుని ఊగుతున్న అనుభూతి.

''అయాం సారీ! మీ బర్త్‌డేకి మీకు జీవితాంతం గుర్తుండే మంచి గిఫ్ట్ ఇవ్వాలని..మీ ప్రతి పుట్టిన రోజు..ఈ అనుభూతి మిమ్మల్ని అలరించాలని..నన్నింతగా ప్రేమించే మీకు నేనేమివ్వగలను? నన్ను తప్ప..అందుకే ఈ ఆలస్యంతో ఇది నేను మీకిచ్చే తొలికానుక..'' కనుకొనల్లో నీళ్లతో..ప్రేమంతా గొంతులో నింపుకున్న ఆర్తితో..ఏమోమో చెప్తున్న ఆమెని మాట్లాడనివ్వలేదు ప్రభాత్. హత్తుకుపోయాడు.

ఎవరు పోటీ రాగలరు అతనికి? రివ్వున తిరిగే సుడిగాలా? తుపాను జోరా? ఉరిమే ఉరుములా? మెరిసే పిడుగులా?

కాలం నెమ్మదిగా సాగుతోంది చిరుగాలితో కలిసి... మాఘమాసంలో మరో మంచిరోజును భద్రపరుచుకున్న సంతోషంతో.

☆

## రంభ కొత్త అవతారం

**రంభ అనగానే గ్లామరస్ పాత్రలే కళ్ల ముందు మెదలుతాయి కదా! అందుకనే కాబోలు ఓ సర్‌ప్రయిజ్ ఇవ్వబోతోంది రంభ. త్వరలో రిలీజ్ కాబోయే 'గోపి' సినిమాలో లక్ష్మీదేవతగా రంభ దర్శనమివ్వబోతోందిట. రచయిత జనార్దన్ మహర్షి దర్శకత్వం వహిస్తున్న ఈ సోషియో ఫాంటసీ సినిమాలో రంభ 'లక్ష్మి'గా భక్తిరస పాత్రలో కనిపించడం వెరయిటీయేగా!**